పద్యాలు, గేయాలు, వ్యాసాలు, కథలు, అముద్రితాలు: శ్రీనివాస శతకం, ఖండకావ్యం; భక్తాంజలి క్రమాలంకారము, విజయ విలాసము (నవలలు), భక్త్రతయము.

**73. రావెళ్ళ రామయ్య**
వయస్సు: 54 సం॥లు. తెలుగు పండితుడు. జిల్లా పరిషత్తు హైస్కూలు, నూతక్కి, గుంటూరు తాలూకా. అముద్రితాలు: మానవ జీవితం గాంధీ మహాత్ముడు, శ్రీగాంధీస్తుతి, గాంధీ సుప్రభాతమ్. (రేడియో ప్రసారితములు)

**74. మర్రాపు వెంకట రమణమూర్తి**
వయస్సు: 53 సం॥లు. రైతు, సంగాడ, బొబ్బిలి తాలూకా, శ్రీకాకుళం జిల్లా; ముద్రితాలు: ప్రథమస్వతంత్ర గీతం, ఆంధ్రులకు వినతిపత్రము అముద్రితాలు: ఏలకును ఏనుగు (ప్రహసనం)

**75. ఆచంట జానకిరామ్**
వయస్సు: 59 సం॥లు. పారిజాత; బాలాజీ కాలనీ తిరుపతి. ముద్రితాలు: నాస్మృతి పథంలో, సాగుతున్న యాత్ర.

**76. ఆదివిష్ణు విఘ్నేశ్వరరావు (ఆదివిష్ణు)**
వయస్సు: 22 సం॥లు. స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్టు కార్పొరేషన్‌లో అకౌంట్సు గుమాస్తా. విజయవాడ; చిరునామా: ఆదివిష్ణుభవన్, మాచవరం. చిలకలపూడి పోస్టు, బందరు. ముద్రితాలు: ప్రముఖ పత్రికలలో కథలు.

**77. బోణం నాగభూషణరావు (భూషణం)**
వయస్సు: 24 సం॥లు. ఉపాధ్యాయుడు, చినమేరంగి పోస్టు; పార్వతీపురం తాలూకా, శ్రీకాకుళం జిల్లా. ముద్రితాలు: ప్రముఖ పత్రికలలో కథలూ గేయాలూ, వ్యాసాలు, నాటకాలూ, సాలెగూడు (నవల), కొత్తపంతులు (నాటిక) నిప్పురవ్వలు (గేయసంపుటి).

**78. పురిపండా అప్పలస్వామి (వైశాఖి)**
వయస్సు: 57 సం॥లు రచయిత, ప్రస్తుత చిరునామా. సాలూరు, పూరీజిల్లా, ముద్రితాలు: సౌదామిని, కిరాతార్జునీయం, వ్యావహారికాంధ్ర మహాభారతం, వాల్మీకిరామాయణం; అముద్రితాలు: సౌందరనందం, కథావళి, పులిపంజా, వ్యాసాలు

**79. చివుకుల సీతారామశర్మ**
వయస్సు: 37 సం॥లు. పార్టుహేండ్ టైపిస్టు. కవిత్రయ ప్రసాదం, 4వ లైను. బ్రాడీపేట, గుంటూరు-2. ముద్రితాలు; వేంకటేశ్వర స్తవము, శివస్తుతి, అముద్రితాలు: పారిజాతం (ఖండకావ్యం)

**80. పంతుల శ్రీరామశాస్త్రి (స్వైరవిహారి; హర్షవర్ధన)**
వయస్సు: 39 సం॥లు. ఉపాధ్యాయుడు, న్యూ కోలనీ, రాయఘుడపోస్టు. కోరాపుట్ జిల్లా. ఒరిస్సా. ముద్రితాలు: ప్రముఖ పత్రికలలో కథలు నాటికలు, పద్యములు; రేడియో నాటికలు.

**81. పి. వి. రత్నం**
వయస్సు: 50 సం॥లు. హెడ్మాష్టరు; జి. సి. డి. హైస్కూలు, రాయఘుడ. కోరాపుట్ జిల్లా, ఒరిస్సా, ముద్రితాలు: ప్రముఖ పత్రికలలో కథలు, వ్యాసాలు, విమర్శనలు, నాటికలు, తెలుగు ఒరియా భాషలలో అముద్రితం: ఒరియాకవులపై విమర్శన గ్రంథము ఒరియాకవులపై తెలుగు కవుల ప్రభావం.

**82. గోవాడ నిరీక్షణరావు (నాగరాజు)**
వయస్సు: 46 సం॥లు. ఎడిటర్; భాగ్యనగర్. మల్కాపట్టణం, మచిలీపట్టణం. కృష్ణాజిల్లా, ముద్రితాలు: ఉక్కుమనిషి (స్టాలిన్) చరిత్ర; కథాలోకం, పెళ్ళంటే ఏమిటి? అముద్రితాలు: ఐలండ్ ఆఫ్ హీరోస్, కథాసంపుటి, పిల్లల నాటికలు. గేయాలు.